# ప్రియాంబుల్

**విషయము** : పురపాలక సంఘం - బోధన్ - నీటి సరఫరా - నీటి కుళాయి కనెక్షన్ విరాళము మరియు చార్జీల గురించి.

పై విషయానుసారము ప్రభుత్వము వారు జి.ఓ.యం.ఎస్.నెం. 303 తేది : 3-8-2004 ద్వారా నీటి కుళాయి కనెక్షన్‌ల యొక్క విరాళము మరియు చార్జీలు ఈ క్రింది విధముగా పెంచినారు.

| | ప్రస్తుత రేటు | పెంచిన రేటు |
|---|---|---|
| 1. విరాళము (సాధారణ) | 4000.00 | 6000.00 |
| 2. విరాళము (ఓ.వై.టి.) | 7000.00 | 10,500.00 |
| 3. నీటి చార్జీలు (నెలకు) | 45.00 | 100.00 |

మరియు దారిద్ర్య రేఖకు దిగువ వున్న కుటుంబములకు తెల్ల రేషన్ కార్డు పొందియున్నట్లయితే రూ॥ 1200/-లకు నీటి కుళాయి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినారు. అట్టి మొత్తము 12 నెలల నెలసరి వాయిదాలతో (నీటి చార్జీలతో సహా) కట్టవచ్చని ఆదేశించినారు.

కౌన్సిల్ వారు తమ తీర్మాణము నెం. 42 తేది 24-9-2004 ద్వారా బోధన్ పురపాలక సంఘం యొక్క ఆర్థిక పరిస్థితి సరిగా లేక సిబ్బంది వేతనాలు చెల్లించలేని స్థితిలో వున్నందున ఇట్టి తరుణములో జి.ఓ.యం.ఎస్. నెం. 303 ఎం.ఎ. మరియు యుడి. తేది : 3-8-04 ప్రకారము బిలో పావర్టి లైనులో గల పట్టణవాసులకు క్లాస్ నెం. 3 లో పొందుపరచిన నిబంధనల అనుసారము రూ॥ 1200/-లకే అది వాయిదా పద్ధతిలో నల్లా కనెక్షన్‌లు ఇవ్వడము సాధ్యపడదని కౌన్సిల్ తీర్మానించడమైనది. బిలో పావర్టీ లైన్‌లో గల పట్టణవాసులకు నల్లా కనెక్షన్‌లకు ఎస్.ఎస్.డి.పి. స్కీం క్రింద కేటాయిస్తూ అట్టిలోటు మొత్తాన్ని ఎస్.ఎస్.డి.పి. నిధుల నుండి లోకల్ మున్సిపల్ కౌన్సిల్‌కు లోటు మొత్తము రూ॥ 2800/- ఒక్కొక్క నీటి కుళాయికి భర్తీ చేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుచూ ఏకగ్రీవంగా తీర్మానించనైనది.

ఇట్టి విషయము గూర్చి గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అధికారులు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారితో సంప్రదించి తగు ఆదేశాలు పొందుటకు కృషి చేయవలసినదిగా కోరుతూ కౌన్సిల్ తీర్మానించినది.

- Cont. Page No. 2.

2004 సం॥ములో బోధన్ పట్టణ పరిస్థితులు నెలకొని వున్నందున జనరల్ డోనేషన్ రూ॥ 4,000/- ల నుండి రూ॥ 6,000/- ల వరకు మరియు ఓ పైటి డోనేషన్ రూ॥ 7,000/- ల నుండి రూ॥ 10,500/- కు పెంచుటకు జి.ఓ.యం.యస్. నెం. 303 క్లాస్ నెం.1 లో కోరిన నిబంధనలను ఒక సంవత్సరము పాటు వాయిదా వేయుటకు కౌన్సిల్ తీర్మానించినారు.

కావున ప్రభుత్వ జి.ఓ.యం.యస్. నెం. 303 తేది : 3-08-2004 ప్రకారము దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న కుటుంబాలకు తెల్ల రేషన్‌కార్డు పొందియున్న మరియు వారి ఆర్థిక పరిస్థితులు క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి అర్హతగల వారికే రూ॥ 1,200/- లకు నీటి కుళాయి మంజూరు చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు పంపనైనది మరియు జి.ఓ.నెం. 303 తేది 3-8-2004 ను అమలు పరుచుటకు కోరనైనది.

మున్సిపల్ ఇంజనీర్
బోధన్.

కమీషనర్
పురపాలక సంఘం,
బోధన్.

తీర్మానము సం 25 తేది 11/8/2005

ప్రత్యేక అధికారి

Joint Collector
& Special Officer
BODHAN MUNICIPALITY